# 20 రోజులలో ఆరోగ్యశ్రీ కార్డు

| | |
|---|---|
| 1వ రోజు | ఆర్.టి.జి.ఎస్. సేవల ద్వారా సిస్టం వ్యాలిడేషన్ పొందిన దరఖాస్తును స్వీకరించవలెను. |
| 2వ రోజు నుండి 6వ రోజు వరకు | సంబంధిత శాఖ మరియు జిల్లా ఆరోగ్యశ్రీ సమన్వయకర్త చే పరిశీలన |
| 7వ రోజు | UHIDను జెనరేట్ చేయుట మరియు హెల్త్ కార్డు ఆమోదించుట |
| 8వ రోజు | PDFను జెనరేట్ చేసి ప్రింటింగ్ కొరకు ప్రింటర్ కు పంపుట. |
| 9వ రోజు నుండి 19వ రోజు వరకు | కార్డులను ముద్రించి సంబంధిత సచివాలయాలకు రవాణా చేయుట. |
| 20వ రోజు | సంబంధిత వాలంటీర్ ఆరోగ్య కార్డును ధరఖాస్తుదారునికి వారి ఇంటివద్ద పంపిణీ చేసి లబ్దిదారునికి కార్డు అందినట్లుగా బయోమెట్రిక్ ద్వారా ఎక్నాలేడ్జిమేంట్ తీసుకోవలెను. |

**గమనిక:** సేవలకు నిర్దేశించిన కాలపరిమితి ఒప్పందం (SLA) ప్రకారం దరఖాస్తు స్వీకరించిన తేదీ నుండి 20 పనిదినాలలో మొత్తం ప్రక్రియను పూర్తిచేసి లబ్దిదారుకి ఆరోగ్య కార్డు అందించవలెను.

## ప్రామాణిక క్రియా విధానం

| క్ర. సం. | కార్యక్రమం | తీసుకోవాల్సిన చర్యలు | బాధ్యత వహించు అధికారి/ సిబ్బంది/ వ్యక్తి |
|---|---|---|---|
| 1 | దరఖాస్తు స్వీకరణ | ఈ క్రింది సాక్ష్యపత్రాలతో దరఖాస్తును స్వీకరించవలెను.<br>1. ఆదార్ కార్డు కాపీ<br>2. కుటుంబ ఫోటో | గ్రామ/వార్డు వాలంటీర్ |

| క్ర. సం. | కార్యక్రమం | తీసుకోవాల్సిన చర్యలు | బాధ్యత వహించు అధికారి/ సిబ్బంది/ వ్యక్తి |
|---|---|---|---|
| 2 | దరఖాస్తును ఆన్లైన్లో పొందుపరచుట | GSWS లేదా నవశకం పోర్టల్ నందు దరఖాస్తు వివరాలను నమోదు చేయవలెను. తద్వారా వచ్చిన YSR (Your Service Request) నెంబర్ వాలంటీర్ కు లేదా ధరఖాస్తుదారునికి ఇవ్వబడును. మరియు సాక్ష్య పత్రాలను ఆన్లైన్ లో అప్లోడ్ చేయవలెను. | డిజిటల్ అసిస్టెంట్ |
| 3 | దరఖాస్తు ధృవీకరణ | ఈ క్రింది ప్రమాణాలతో దరఖాస్తుకి క్లస్టర్ ఐడి ఇచ్చిన తరువాత శాఖాపరమైన డేటాబేస్ నుండి సిస్టం (ఆటోమేటిక్) ద్వారా ధ్రువీకరించబడుతుంది.<br>a. కుటుంబ ఆదాయం రూ.5 లక్షలు మరియు అంతకన్నా తక్కువ ఉన్నదా.<br>b. ప్రభుత్వ ఉద్యోగి/పించనుదారు<br>c. వ్యక్తిగత వాహనం ఒకదానికన్నా ఎక్కువ ఉన్నదా.<br>d. కుటుంబానికి పట్టణాలలో 3000 చదరపు అడుగుల లోపు ఉన్ననిర్మాణ స్థలం లేదా ఎలాంటి స్థిరాస్తి లేకపోవడం<br>e. సంబంధిత కుటుంబం మాగాణి భూములు 12 ఎకరాలు లేదా మెట్టభూములు 35 ఎకరాలు లేదా మెట్ట మరియు మాగాణి భూములు కలిపి 35 ఎకరాలు లోపుగా కలిగి ఉండవలెను. | ఆర్.టి.జి.ఎస్. |
| 4 | ఆటో వ్యాలిడేట్ | దరఖాస్తులో ఇవ్వబడిన అర్హత నిబంధనలు అన్నింటినీ సిస్టం ద్వారా సమ్మిళితమైన వ్యవస్థ ద్వారా ఆటో వ్యాలిడేట్ చేయబడును. | |

| క్ర. సం. | కార్యక్రమం | తీసుకోవాల్సిన చర్యలు | బాధ్యత వహించు అధికారి/ సిబ్బంది/ వ్యక్తి |
|---|---|---|---|
| 5 | స్పందనలో వచ్చిన ఫిర్యాదులు | ఇవ్వబడిన దరఖాస్తులో ఏమైనా అభ్యంతరాలు ఉన్నా లేదా పొరపాటులు ఉన్నా లేదా పట్టణ ప్రాంతంలో ఆస్తి మరియు భూమి కలిగు ఉన్నా వాటిని సంబంధిత డిజిటల్ అసిస్టెంట్ స్పందనలో ఫిర్యాదును నమోదు చేయవచ్చును. | డిజిటల్ అసిస్టెంట్ |
| 6 | దరఖాస్తు పరిశీలన | స్పందనలో వచ్చిన ఫిర్యాదులను సంబంధిత శాఖల వారు పరిష్కరించి సదరు సమాచారంను తిరిగి పంపబడును. | సంబంధిత శాఖ |
| 7 | దరఖాస్తు పరిశీలన | స్పందనలో ఫిర్యాదు ముగిసినప్పటికీ, దరఖాస్తుదారు పథకానికి అర్హులైతే అట్టి వారికి సంబంధిత జిల్లా ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ ఆమోదించవచ్చును. | ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ |
| 8. | తిరస్కరించబడిన దరఖాస్తులను అప్లేట్ చేయుట | సరైన కారణంతో తిరస్కరించిన దరఖాస్తుకు సంబంధించిన దరఖాస్తుదారుకి ముద్రించిన ఎండార్స్మెంట్ ను జారీ చేయవలెను. | డిజిటల్ అసిస్టెంట్ |
| 9 | డిజిటల్ హెల్త్ కార్డును ముద్రించుట | 5 రోజుల తరువాత అర్హత కలిగిన మరియు ఆమోదించబడిన అన్ని దరఖాస్తులకు డిజిటల్ అసిస్టెంట్ లాగిన్ వద్ద ప్రింట్ తీసుకొనుటకు అందుబాటులో ఉంటుంది. | డిజిటల్ అసిస్టెంట్ |
| 10 | లబ్ధిదారుకి ఆరోగ్య కార్డు అందించుట | సంబంధిత వాలంటీర్ ఆరోగ్య కార్డును ధరఖాస్తుదారునికి వారి ఇంటివద్ద పంపిణీ చేసి లబ్ధిదారునికి కార్డు అందినట్లుగా బయోమెట్రిక్ ద్వారా ఎక్నాలేడ్జిమేంట్ తీసుకోవలెను. | వాలంటీర్ |

## అనుబంధం

**అన్ని కుటుంబాలు ఈ క్రింది అర్హత ప్రమాణాలు విధిగా పాటించవలెను:**

1. బియ్యం కార్డు కలిగియున్న వారందరూ అర్హులు.

2. పించను కార్డు, జగనన్న విద్యా దీవెన మరియు జగనన్న వసతి దీవెన పథకాలకు అర్హులైన వారు ఈ పథకానికి అర్హులు. For other families, the following criteria are applicable.

3. భూ యాజమాన్యము:

   a. మాగాణి భూమి 12 ఎకరాల కన్నా తక్కువ.

   b. మెట్ట/మెరక భూమి 35 ఎకరాల కన్నా తక్కువ.

   c. మెట్ట మరియు మాగాణి కలిపి 35 ఎకరాల లోపు

4. వార్షిక కుటుంబ ఆదాయము:

   a. 5 లక్షలు లేదా అంతకు తక్కువ కుటుంబ వార్షిక ఆదాయము కలిగిన వారు (జీతము ధృవీకరణ పత్రంను రుజుపత్రంగా సమర్పించవచ్చును)

   b. ఆదాయ పన్ను చెల్లింపుదారులు: 5లక్షల లోపు ఆదాయపన్ను చెల్లింపులను చేస్తున్న కుటుంబాలు అర్హులు. (ఆదాయ పన్ను రిటర్న్ పత్రం)

5. ఉద్యోగి: శాశ్వత ప్రభుత్వ ఉద్యోగి/ పించనుదారు మినహాయించి మరే ఇతర ఉద్యోగి అయినా వారి వార్షిక ఆదాయం 5లక్షల లోపు ఉంటె వారు ఈ పథకానికి అర్హులు. ప్రభుత్వంలో కానీ లేదా ప్రైవేటుగా గానీ కాంట్రాక్టు, ఒప్పంద ఉద్యోగులు, పార్ట్-టైం ఉద్యోగులు, శానిటరీ వర్కర్లు, గౌరవ వేతనం ఆధారంగా పనిచేసే ఉద్యోగులు ఎవరైనా 5లక్షల లోపు వార్షికాదాయం కలిగియున్న వారు అర్హులు.

6. మునిసిపల్ ఆస్తిపన్ను చెల్లింపు దారులు: 3000 చదరపు అడుగుల (334 Sq. Yds) స్థలం లోపు ప్రాంతానికి మునిసిపల్ ఆస్తిపన్ను చెల్లింపుదారులు ఈ పథకానికి అర్హులు.

7. సొంత వాహనము: ఒక కుటుంబానికి/గృహానికి ఒక వాహనము కంటే ఎక్కువ ఉండరాదు.